క్లుప్తంగా

శివ మాలాధారులకు బిక్ష ప్రారంభం



శివ మాలాధారులకు బిక్ష వడ్డిస్తున్న నారాయణ స్వామి

బేతంచెర్ల: పట్టణానికి సమీపాన నంద్యాల రహదారిలో వెలసిన దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో శివ మాలాధారులకు గురుస్వామి మాదినేని నారాయణ స్వామి ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమాన్ని ఆదివారం సమరసతసేవా ఫౌండేషన్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు నాగ మోహన్, బుగ్గన ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. శివ స్వాములకు 41 రోజుల పాటు బిక్ష ఐదేళ్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు గురుస్వామి నారాయణ స్వామి తెలిపారు.

తండాలో బోరు ఏర్పాటు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని ఉమ్మాయిపల్లె తండాలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఆదివారం బోరు ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు చెందిన బోరులో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో తండాలో నీటి సమస్య ఏర్పడింది. సర్పంచ్ లక్ష్మీదేవి సమస్యను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో బోరు వేయించారు. నీళ్లు పుష్కలంగా పడటంతో తండా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్‌కు తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

మంగపల్లెలో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరానికి తరలివచ్చిన జనం

సంజామల: మండల పరిధిలోని మంగపల్లె గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పెద్దిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నంద్యాల గురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ అధినేత డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి ప్రతినెలా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈ మేరకు వైద్య శిబిరంలో గుండె , బీపీ, షుగర్, కంటి, ఊపిరితిత్తులు తదితర వ్యాధులకు డాక్టర్లు వైద్య పరీక్షలకు నిర్వహించి అవసరం మేరకు ఉచితం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గురురాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్స్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి, పెద్దిరెడ్డి, షెక్షావలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మరక్షా నిధికి సహకరించాలి



విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్ : హిందూ ధర్మ సంరక్షణకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్మరక్షా నిధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బనగానపల్లె మండల విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు వడిశెల రమణా రెడ్డి,మండల కార్యదర్శి గెలగాని ఓబులరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ధర్మ రక్షా నిధి కోసం విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ విరాళాల సేకరణ కార్యక్రమం మార్చి 15వ వరకు ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమవంతు సాయం చేయాలని కోరారు.

బీజేపీని ఓడించండి



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

డోన్ టౌన్ : రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా పదేళ్లు ఇవ్వాలని ఆనాడు కాంగ్రెస్‌ను డిమాండ్ చేసిన బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లైనా న్యాయం చేయలేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నింటినా కేంద్రం స్పందించడం లేదన్నారు. ప్రజాభిప్రాయాన్ని పెడ చెవిన పెట్టి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి కుట్రలు పన్నిందని ఆరోపించారు. సమావేశంలో నాయకులు శివరామ్, రామాంజనేయులు, నాగమద్దయ్య, దేవిలక్ష్మీ, హబీబ్‌భాషా, అశోక్, మాణ్యింశెట్టి, అబ్దుల్ లతీఫ్, సుధాకర్, నక్కి హరి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్పందన తాత్కాలికంగా రద్దు

బొమ్మలసత్రం: నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరగాల్సిన పోలీస్ స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు ఆయా స్టేషన్ పరిధిలోని సీఐ, డీఎస్పీ కార్యాలయాల్లో వినతులు ఇవ్వాలన్నారు.



సకల వసతులతో నిర్మించిన వందపడకల ఏరియా ఆసుపత్రి



ఆధునిక కూరగాయల మార్కెట్



ఎస్సీ, బీసీ బాల బాలికల వసతిగృహాలు, కళాశాల సముదాయం

డోన్ ప్రజల కల సాకారం!

- వంద పడకల ఆసుపత్రి, కూరగాయల మార్కెట్, ఎస్సీ, బీసీ బాల బాలికల వసతి గృహాలు, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూళ్లను ప్రారంభించిన మంత్రి బుగ్గన
- వెల్లువెత్తుతోన్న హర్షాతిరేకాలు



మున్సిపల్ కార్యాలయ ముఖద్వారాన్ని జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డితో ప్రారంభింపజేస్తున్న మంత్రి బుగ్గన, చిత్రంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, మున్సిపల్ చైర్మన్ రాజేష్

డోన్ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అంకిత భావంతో డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రత్యేక చొరవ తీసుకుని మండల కేంద్రాలతోపాటు మారుమూల గ్రామాలకు సైతం మౌలిక వసతులు సమకూర్చారు. ప్రత్యేకించి డోన్ పట్టణ ప్రజల ఏళ్లనాటి కల సాకారం చేశారు. అతిరథ మహారథులు ఏళ్లతరబడి ప్రాతినిధ్యం వహించినప్పటికీ ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోని డోన్ పట్టణాన్ని మంత్రి బుగ్గన సుందరంగా తీర్చిద్దిదడంతో ప్రజల నుంచి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. డోన్ పట్టణంలో రూ.102 వెచ్చించి పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఆదివారం జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నకేశవయ్యగౌడ్‌తో కలిసి ప్రారంభించారు మంత్రి బుగ్గన. గుత్తిరోడ్డులో రుద్రాక్షగుట్ట వద్దక పదెకారల్లో రూ. 40 కోట్లతో నిర్మించిన వందపడకల ఏరియా ఆసుపత్రి, రూ. 11 కోట్లతో నిర్మించిన బీసీ,ఎస్సీ బాల, బాలిక వసతి గృహాలు, కళాశాల భవనాల సముదాయాన్ని మంత్రి బుగ్గన ప్రాంభించారు. డోన్ పాతబస్టాండ్ మార్కెట్ స్థానంలో రూ. 16 కోట్లతో అత్యాధునికి వసతులతో నిర్మించిన మార్కెట్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా రూ. 6 కోట్లతో నిర్మించిన క్లబ్ హౌస్, రూ. 2 కోట్లతో డాక్టర్ రామసుబ్బయ్య పార్క్‌లో నిర్మించిన స్విమ్మింగ్ పూళ్లను ప్రారంభించడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిద్దారంటూ మంత్రి బుగ్గనకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా బుగ్గనకు... మొట్టమొదటి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టే ముందు ప్రతులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందజేసినప్పటి చిత్రపటాన్ని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న కేశవయ్యగౌడ్, కౌన్సిలర్ టమటం లక్ష్మి దంపతులు అందజేశారు.



సుందరంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్



మున్సిపల్ కార్యాలయ ముఖద్వారం



క్లబ్‌హౌస్

వ్యవసాయానికి ఈ వారం విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లోనే తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల, గుళ్లదూర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కోవెలకుంట్ల, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు పీడర్లకు సంబంధించి ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ వివరించారు.

సంజామల: మండలంలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, నొస్సం, పేరుసోముల పీడర్ల విద్యుత్ సరఫరా వేళలను వివరించారు. ముక్కమల్ల, ముదిగేడు, అల్వకొండ, వసంతాపురం, కమలపూరి, గిద్దలూరు, కానాల, అక్కంపల్లె, ఆర్.లింగందిన్నె, రామిరెడ్డిపల్లె పీడర్లలకు సంబంధించి ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ వివరించారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

ప్యాపిలి: ఏనుగుమర్రి గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగు చిన్న లక్ష్మన్న (40) కోలుకోలేక మృతి చెందినట్లు ప్యాపిలి పోలీసులు తెలిపారు. డోన్ పట్టణానికి చెందిన శివ, చిన్నలక్ష్మన్న ద్విచక్రవాహనంపై డోన్ నుంచి ప్యాపిలికి వెళ్తుండగా అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టిన విషయం విదితమే. గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్నలక్ష్మన్న కోలుకోలేక ఆదివారం మృతి చెందాడు. మరోవ్యక్తి శివ చికిత్స పొందుతున్నాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

అవుకు: మండల కేంద్రం అవుకు పట్టణం కోటవీధికి చెందిన షేక్ జమాబి(45) ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ జమా బి ఆరు నెలలుగా కడుపు నొప్పితో బాధ పడుతుంది. కడుపు నొప్పి భరించలేక ఇంట్లో ఎవ్వరూలేని సమయం చూసి ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలి భర్త ఖాదర్ బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

నేడు వాటర్ గ్రిడ్ పథకాన్ని ప్రారంభించనున్న మంత్రి

- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



బేతంచెర్ల మండలంలోని బుగ్గానిపల్లె గ్రామం వద్ద నిర్మించిన ట్రీట్‌మెంట్ ప్లాంట్



ప్రారంభోత్సవానికి సిద్ధంగా నీటి శుద్ధి కేంద్రం

బేతంచెర్ల: డోన్ నియోజవర్గ ప్రజల నీటి సమస్యకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శాశ్వతంగా పరిష్కారం చూపుతున్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసేందుకు రూ. 351 కోట్లతో డోన్ వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బేతంచెర్ల మండలంలోని బుగ్గానిపల్లె తాండ వద్ద ఎనిమిది ఎకరాల్లో నిర్మించిన 42 ఎంఎల్‌డీ ట్రీట్ మెంట్ ప్లాంట్(నీటి శుద్ధి కేంద్రం) నిర్మాణం పూర్తి కావడంతో సోమవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించనున్నారు. పాణ్యం మండలం గోరుకల్లు జలాశయం వద్ద ఇన్‌టెక్‌వెల్ దగ్గర నుంచి పంపింగ్ ద్వారా బుగ్గానిపల్లె తాండా వద్ద ఉన్న ట్రీట్ మెంట్ ప్లాంట్ వద్దకు నీటిని సరఫరా చేసి అక్కడ నీటిని శుద్ధి చేసి మొదటి విడతగా బేతంచెర్ల పట్టణానికి సరఫరా చేయడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండవ విడతలో డోన్, మూడవ విడతలో ప్యాపిలి మండలాలకు తాగునీరు అందించడానికి అధికారులు శరవేగంగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు.

నేడు ప్యాపిలి మండలంలో మంత్రి బుగ్గన పర్యటన

ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం ప్యాపిలి మండలంలో పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపాయి. బోయవాండ్లపల్లి గ్రామం వద్ద పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దిన వాల్మీకి గుహలను మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం భూపంపిణీ కార్యక్రమంలో భాగంగా బోయవాండ్లపల్లి గ్రామానికి చెందిన 53 మంది రైతులకు 108 ఎకరాలు మంత్రి పంపిణీ చేయనున్నారు. డోన్-రాయలచెరువు రోడ్డు నుంచి పెద్దపాయి వరకు వేసిన రోడ్డును మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం రాచవాండ్లపల్లి నుంచి గాజులపల్లి వరకు వేసిన రోడ్డు, నల్లమేకలపల్లి నుంచి బోయవాండ్లపల్లి వరకు వేసిన రోడ్డును మంత్రి ప్రారంభిస్తారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఓహెచ్‌ఆర్ ట్యాంక్ ప్రారంభానికి సిద్ధం

సంజామల: మండల పరిధిలోని ఆల్వకొండ గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పథకం కింద రూ.65లక్షలతో చేపట్టిన ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులు పూరయ్యాయి. గ్రామస్తుల తాగునీటి సమస్యను శాశ్వత పరిష్కారించేందుకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరువతో రూ.65 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరుకు 40 వేలు లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిర్మాణం పూరయి ప్రారంభానికి ముస్తాబైంది. గ్రామంలో సురక్షితమైన నీరు అందించాలన్న ఉద్దేశంతో ఇప్పటికే ఇంటిటికీ కుళాయి ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదగా ప్రారంభించడానికి ఏర్పాటు చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉపేంద్ర రెడ్డి, ఆల్వకొండ వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్సీ బాబు తెలిపారు.



ఆల్వకొండలో రూ.65లక్షలతో నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంక్

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు



రూ.28లక్షలతో నిర్మించిన గ్రామీణ మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచా

బనగానపల్లె : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మండలంలోని చెరువుపల్లె గ్రామంలో రూ.1.75 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆదివారం ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాటసాని ప్రాంభించారు. రూ.28లక్షలతో నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంకు, రూ.7లక్షల ఎంపీ నిధులతో పంపింగ్ మైయిన్‌లైన్ రూ.15లక్షలతో డిస్ట్రిబ్యూషన్‌లైన్, మరో రూ.15లక్షలతో ఓహెచ్‌ఆర్ ట్యాంకు ఆధునీకరణ, రూ.45లక్షలతో సీసీ రోడ్లు, రూ.44లక్షలతో గ్రామ సచివాలయం, రూ.20.80లక్షలతో నిర్మించిన హెల్త్‌క్లినిక్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గ్రామానికి గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండేదని, రూ.65లక్షలతో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందన్నారు. రోడ్ల అధ్వానంగా ఉండేవని, ప్రస్తుతం సీసీ రోడ్లు నిర్మించామని గుర్తు చేశారు. నాడు ఏ పనికావాలన్న టీడీపీ నాయకులు ప్రతి పనికి ఒక రేటు ఖారారు చేసి డబ్బులు వసూళ్లు చేసేవారని, నేడు సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా నేరుగా సేవలు అందుతున్నాయన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో సీఎం వైఎస్ జగన్ మళ్లీ సీఎంకావడం తథ్యమన్నారు. ఎంపీ పోచాబ్రహ్మనంద రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అర్హులందరికీ న్యాయం జరుగుతుందని, ఓర్వలేని టీడీపీ నాయకులు అసత్యారోపణలకు పాల్పడుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని, మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, పీఆర్‌ఏఈ మహేష్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, వైఎస్సార్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ హుస్సేన్‌బీ, ఎంపీటీసీ లక్ష్మీనారాయణమ్మ, నాయకులు పుల్లయ్య, గడ్డం చిన్నబాషా, రామసుబ్బయ్య, సూర్యనారాయణరెడ్డి, మిద్దెభూపాల్, నాగరాజు, ఉస్మాన్, రామకృష్ణరెడ్డి నాగమద్దిలేటి, చిన్నబాలజీ ఇమాంహుస్సేన్, సురేష్‌నాయుడు, కామినిబాలుడు, నాగేంద్ర, శేఖర్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

ప్యాపిలి: ఏనుగుమర్రి గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగు చిన్న లక్ష్మన్న (40) కోలుకోలేక మృతి చెందినట్లు ప్యాపిలి పోలీసులు తెలిపారు. డోన్ పట్టణానికి చెందిన శివ, చిన్నలక్ష్మన్న ద్విచక్రవాహనంపై డోన్ నుంచి ప్యాపిలికి వెళ్తుండగా అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టిన విషయం విదితమే. గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్నలక్ష్మన్న కోలుకోలేక ఆదివారం మృతి చెందాడు. మరోవ్యక్తి శివ చికిత్స పొందుతున్నాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

అవుకు: మండల కేంద్రం అవుకు పట్టణం కోటవీధికి చెందిన షేక్ జమాబి(45) ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ జమా బి ఆరు నెలలుగా కడుపు నొప్పితో బాధ పడుతుంది. కడుపు నొప్పి భరించలేక ఇంట్లో ఎవ్వరూలేని సమయం చూసి ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలి భర్త ఖాదర్ బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

నేటి నుంచి ప్రజాభిప్రాయ సేకరణ

డోన్ టౌన్ : స్థానిక విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు వార్షిక ఆదాయ అవసరాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఈఈ ప్రసాద్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2024-25 నుంచి ఐదేళ్ల కోసం ఏపీ ఎస్పీడీసీఎల్ ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలు తదితరాలపై ప్రతిపాదించిన వాటిపై ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందన్నారు. ప్రజలకు ఏవైన అభ్యంతరాలు ఉంటే డోన్ డివిజన్ కరెంటు ఆఫీసులో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా తెలియ జేయవచ్చని చెప్పారు. ఉదయం 10 .30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 2గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఈ కార్యక్రమం మూడు రోజులు జరుగుతుందని ఆయన వివరించారు.

ఇబాదత్‌ఖానా ముస్తాబు



దివంగత కాటసాని నాగార్జునరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.35లక్షలతో నిర్మించిన ఇబాదత్ ఖానా

- రేపు ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణం, అవుకు మెట్ట సమీపంలో కొండపేటలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెద్దకుమారుడు దివంగత కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.35లక్షలతో నిర్మించిన ఇబాదత్‌ఖానా ముస్తాబయ్యింది. ఈ నెల 30వ తేదిన ఎమ్మెల్మే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు పట్టణ షియా ప్రజలు పెద్దలు ఆదివారం తెలిపారు. సాయంత్రం ప్రారంభించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, కోడలు మేధాశ్రీరెడ్డి హాజరవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని షియా ప్రజలు పిలుపు ఇచ్చారు.



గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో (1994-95 బ్యాచ్) ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులపై పూర్వ విద్యార్థులు పూలు చల్లుతూ స్వాగతం పలికి గురు భక్తిని చాటుకున్నారు.ముందుగా పాఠశాల వ్యవస్థాపకుడు శేషారెడ్డి విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం హెచ్ఎం ఆదినారాయణ, ఉపాధ్యాయులు వెంకట్‌రావు, రామశర్మ, మల్లికార్జున, హజరత్‌ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు విష్ణు, జానర్థన్, రామ్‌ప్రసాద్, శ్రీనివాసులు, రవి, శంకర్, సుబ్బయ్య, రామన్ గౌడు, కృపరాజు, మాధవి, ఉమా, రాధ, నాగవేణి పాల్గొన్నారు.



ఒకే వేదికపై ఎస్ఎస్ఎల్‌సీ బ్యాచ్ విద్యార్థులు

అ'పూర్వ' కలయిక

కోవెలకుంట్ల: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1968-69 ఎస్ఎస్ఎల్‌సీ చివరి బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఒక వేదికపై చేరారు. హైదరాబాద్, బెంగళూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో స్థిరపడిన రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారులు ఈ వేదిక ద్వారా కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు జీవీ సుబ్బారెడ్డి, తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, బాబుసాహెబ్‌ను సత్కరించి గురుభక్తి చాటుకున్నారు.